క్లుప్తంగా

ప్రశాంత ఎన్నికలే లక్ష్యం



వాహనదారులకు సూచనలు చేస్తున్న ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్

మనుబోలు : జాతీయ రహదారిపై మద్యం, నగదు అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసి ప్రశాంతంగా ఎన్నికలను నిర్వహించడమే లక్ష్యమని ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ అన్నారు. మండలంలోని బద్దెవోలు క్రాస్‌రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్టును ఆదివారం రాత్రి ఎస్పీ ఆకస్మికంగా పరిశీలించారు. స్వయంగా పలు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎటువంటి అక్రమ రవాణాకు అవకాశం లేకుండా పటిష్టమైన చర్యలు చేపడుతున్నామన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామన్నారు. ఎన్నికల నియమావళి అనుసరించి ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించినట్లు సమాచారం ఉంటే సీ-విజిల్ యాప్ ద్వారా లేదా టోల్ ఫ్రీ నంబర్ 112కు కాల్ చేసి తెలియజేయాలన్నారు. ఆయన వెంట ఎస్సై అజయ్‌కుమార్ ఉన్నారు.

నిజాయతీగా ఓటు వేయాలి



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జైభారత్ ప్రతినిధులు

ఇందుకూరుపేట : ప్రతిఒక్కరూ నిజాయతీగా ఓటు వేయాలని జైభారత్ జాతీయ కార్యదర్శి లోక్‌నాథ్ కోరారు. మండలంలోని డేవిస్‌పేట నుంచి ఇందుకూరుపేట వరకు 'జస్ట్ ఓట్ క్యాంపెయిన్' కార్యక్రమంలో భాగంగా బైక్ ర్యాలీని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పేద, ధనిక, మధ్య తరగతుల మధ్య చాలా తేడా ఉందని, వాటిని బద్దలు కొట్టడమే జైభారత్ సంకల్పమని పేర్కొన్నారు. తొలుత డేవిస్‌పేట గ్రామంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్తికేయ, తలారి నాగరాజు, వినయ్, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు



కేంద్ర బలగాల కవాతులో పాల్గొన్న సీఐ, స్థానిక పోలీసులు

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటామని బుచ్చిరెడ్డిపాళెం సీఐ హైమారావు అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో సీఐ ఆధ్వర్యంలో కేంద్ర బలగాల కవాతు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఉండేందుకు, ప్రజలకు అవగాహన కలిగించేందుకు కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించామన్నారు. ప్రతిఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకుని మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని కోరారు.

మేతకెళ్లి మేకల మృతి



సోమశిల: అనంతసాగరం మండలం బొమ్మవరం మజరా గోగులపల్లిలో ఆదివారం పది మేకలు మృతి చెందాయి. బాధితుడు బద్దల మల్లికార్జున తన మేకలను గోగులపల్లి సమీపంలోని చెరువులో రోజు మేతకు తీసుకెళ్లాడు. ఆదివారం అకస్మాత్తుగా 10 మేకలు మృతి చెందాయన్నారు. ఈ విషయమై పశు వైద్యాధికారులకు సమాచారమిచ్చామని తెలిపారు. మేకలు మృతికి కారణాలు తెలియాల్సి ఉంది. పది మేకలు మృతి చెందడంతో రూ.2 లక్షలు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి పరిహారం అందజేయాలని కోరారు.

వైఎస్సార్సీపీలో భారీగా చేరికలు



గజమాలతో సత్కారం





పార్టీలో చేరిన వారితో ఆదాల ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు సిటీ: నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఆదివారం చేరారు. గొల్లకందుకూరు, 18, 29, 30వ డివిజన్లలో టీడీపీ నుంచి 680 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. నగరంలోని తన నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో వీరికి పార్టీ కండువాలను కప్పి ఆదాల సాదరంగా ఆహ్వానించారు. గొల్లకందుకూరు ఎంపీటీసీ సభ్యుడు సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో 100 కుటుంబాలు పార్టీలో చేరాయి. అంకయ్య, చిన్న పెంచలయ్య, వెంకటేశ్వర్లు, గుడి బుజ్జయ్య, పెంచలప్రసాద్, చెరుకూరు అశోక్, ఏటూరు పోలయ్య, తాటిపర్తి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

- 30వ డివిజన్లోని వైఎస్సార్‌నగర్, చంద్రబాబునగర్ ప్రాంతాలకు చెందిన 500 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. అరుణ, గిరిజ, సమీనా, వెన్నెల, బేబీ, బీబీజాన్, షబ్బీర్, షరీఫ్, ఫాతిమా, కుమార్ తదితరులు పార్టీలో చేరారు. క్లస్టర్ - 3 అధ్యక్షులు కమల్, వంశీకృష్ణ పాల్గొన్నారు.
- 18వ డివిజన్‌కు చెందిన 50 కుటుంబాలు జేసీఎస్ కన్వీనర్ వంశీ, శివ, సునీల్‌రెడ్డి, రామిరెడ్డి, బాషా, శివారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరాయి.
- 29వ డివిజన్లోని 30 ముస్లిం కుటుంబాలు యస్దానీ ఆధ్వర్యంలో ఆదాల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. సాదిక్, ఉస్మాన్, రబ్బానీ, అబీద్, ఉమర్, అబూ తదితరులు పార్టీలో చేరారు. మేయర్ స్రవంతి, డీసీసీబీ మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పార్టీ నగరాధ్యక్షుడు సన్నపురెడ్డి పెంచలరెడ్డి, కార్పొరేటర్ మూలె విజయభాస్కర్‌రెడ్డి, నేతలు స్వర్ణా వెంకయ్య, మల్లు సుధాకర్‌రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వేలూరు శివసునీల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- 30, 31వ డివిజన్లోని నక్కాగోపాల్‌నగర్, రామకోటయ్యనగర్ ప్రాంతాలకు చెందిన చెన్నారెడ్డి హరిచంద్రారెడ్డి, జనార్దన్‌రెడ్డి, ముత్తంగి రామయ్య తదితరుల ఆధ్వర్యంలో 30 బేల్దారి మేస్త్రీల కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పేర్నపాటి బాలాజీ, షేక్ బాబు తదితరులు పాల్గొన్నారు.
- 33వ డివిజన్లోని టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు ఆదాల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పర్వతాల శ్రీనివాసులుగౌడ్, మలిరెడ్డి కోటారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలి



మాట్లాడుతున్న మేకపాటి విక్రమ్‌రెడ్డి



ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే

- ఆత్మకూరు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

నెల్లూరు(దర్గామిట్ట): ఆత్మకూరు నియోజకవర్గానికి చెంది బయట ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తున్న యువతతో పాటు తొలిసారి ఓటు హక్కు పొందిన వారు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచించారు. నగరంలోని తన క్యాంప్ కార్యాలయంలో పార్టీ యువజన విభాగ నేతలతో సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. యువజన విభాగ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆంద్రా రాజశేఖర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి మహ్మద్ రఫీ, జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటరెడ్డి, సంగం మండల యువజన విభాగ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశం

మహిళలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందజేసిన సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గానికి చెందిన మహిళా ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ సభ్యులతో నగరంలోని తన నివాసంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంను చేసుకునేందుకు అక్కచెల్లెమ్మలు ముందుకు రావాలని.. సంక్షేమాన్ని ప్రతి ఇంటికీ వివరించాల్సిన బాధ్యత తీసుకోవాలని కోరారు.

పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు తోడేటి భాగ్యమ్మ, ఎంపీపీలు పెయ్యాల సంపూర్ణమ్మ, బోయళ్ల పద్మజారెడ్డి, జెడ్పీటీసీ పందిళ్లపల్లి రాజేశ్వరమ్మ, పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, రావుల లక్ష్మి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్ ఎంపీపీ కంభంశెట్టి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలుడి సన్నిధిలో 'గుడి – బడి'



నెల్లూరు(బృందావనం): మూలాపేటలోని రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవస్థానంలో గుడి – బడి కార్యక్రమాన్ని ప్రణవ పీఠం నగర శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని 45 మంది సభ్యుల బృందం శుభ్రం చేసింది. ఈఓ విరుపావఝుల గిరికృష్ణ, ప్రణవ పీఠ నిర్వాహకుడు మాలేపాటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీజీఈఏ జిల్లా కార్యవర్గ సమావేశం



రమణారెడ్డిని సత్కరిస్తున్న నేతలు

నెల్లూరు(పొగతోట): నగరంలోని ఐఎంఏ హాల్లో ఏపీజీఈఏ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. తాలూకా స్థాయిలో సభ్యత్వాల నమోదు.. తదితర అంశాలపై చర్చించారు. అనంతరం ఏపీజీఈఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏనుగు రమణారెడ్డిని సత్కరించారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్‌రెడ్డి, రామ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి, జిల్లా నేతలు అమరేంద్రరెడ్డి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

19 మంది వలంటీర్ల రాజీనామా

మనుబోలు : మనుబోలు మండలంలో ఇప్పటివరకు 19 మంది వలంటీర్లు రాజీనామా చేసినట్లు ఎంపీడీఓ ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగితాలపూరు గ్రామంలో శనివారం ఒక్కరోజే ఎనిమిది మంది వలంటీర్లు రాజీనామా చేయగా వాటిని ఆమోదించినట్లు తెలియజేశారు. ఇప్పటికే మనుబోలు ఒకటో సచివాలయంలో ఒకరు, రెండో సచివాలయంలో ముగ్గురు, వీరంపల్లిలో ఏడుగురు వలంటీర్లు రాజీనామా చేశారన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

వెంకటాచలం : మోటారు బైక్ ఆటోను ఢీకొని వ్యక్తి గాయపడిన ఘటన మండలంలోని గొలగమూడి సమీపంలో ఆదివారం జరిగింది. బుచ్చిరెడ్డిపాళేనికి చెందిన వెంకటనరసయ్య పని నిమిత్తం బైక్‌పై గొలగమూడి వచ్చాడు. తిరిగి బుచ్చిరెడ్డిపాళెం వెళ్తుండగా, గొలగమూడి పెట్రోల్ బంకు సమీపంలో ప్రమాదవశాత్తు ఆటోను మోటారు బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెంకటనరసయ్యకు గాయాలవ్వగా చికిత్స నిమిత్తం నెల్లూరుకు తరలించారు.

ఐఐటీ గ్రాండ్ ఒలంపియాడ్‌లో ప్రతిభ

ఆత్మకూరు: ఈ అభ్యాస్ అకాడమీ సీఈఓ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన ఐఐటీ గ్రాండ్ ఒలంపియాడ్‌లో ఆత్మకూరు ప్రగతి ఇంగ్లిష్ మీడియం విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఆయా తరగతుల్లో మొదటి, రెండు, మూడో ర్యాంకులు సాధించారు. గుంటూరులో 10వ ఈ అభ్యాసోత్సవ్ కార్యక్రమం వెంకటేశ్వర ఆడిటోరియంలో నిర్వహించారు. ఆత్మకూరు ప్రగతి ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి జగన్ రాష్ట్ర స్థాయిలో ఫస్ట్ ర్యాంకును, 8వ తరగతి విద్యార్థినీ శ్రావ్య ఫస్ట్ ర్యాంకును, 7వ తరగతి విద్యార్థి అజయ్ ద్వితీయ, 6వ తరగతి విద్యార్థినీ ఉషా రాష్ట్ర స్థాయిలో తృతీయ ర్యాంకును సాధించారు.

చేతి వృత్తిదారుల సదస్సు



మాట్లాడుతున్న భాస్కరయ్య

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో చేతి వృత్తిదారుల సదస్సును కటికాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన చేతి వృత్తిదారుల సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనర్ మన్నూరు భాస్కరయ్య మాట్లాడారు. చేతి వృత్తిదారులు, వెనుకబడిన తరగతుల ప్రజల కోసం అండగా ఉంటున్న వామపక్షాలకు మద్దతునివ్వాలని కోరారు. వడ్డెర వృత్తి సంఘ రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్, నేతలు బాలవెంకటేశ్వర్లు, రమేష్‌బాబు, అంకయ్య, శ్రీనివాసులు, రజక వృత్తిదారుల సంఘ నేతలు కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, కల్లుగీత కార్మిక సంఘ నేతలు వెంకయ్య, శుభకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నేతలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బుజబుజనెల్లూరులోని పీఎంపీ కార్యాలయంలో కార్యక్రమాన్ని కమ్యూనిటీ పారామెడిక్స్, ప్రైమరీ హెల్త్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నారాయణ మెడికల్ గ్రూప్ ఏజీఎం భాస్కర్‌రెడ్డి హాజరయ్యారు. వడదెబ్బతో సంభవించే మరణాలను అరికడదాం అనే అంశంపై రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. మొలకెత్తిన సిరిధాన్యాలను పంపిణీ చేశారు. అనంతరం భాస్కర్‌రెడ్డిని సత్కరించారు. నేతలు జయప్రకాష్, వేణుగోపాల్, శేషయ్య, శ్రీనివాసులు, మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రోత్సాహకాల అందజేత



నెల్లూరు(బృందావనం): ఉన్నతంగా ఎదిగేందుకు విద్య ఎంతో ముఖ్యమని రెడ్ల ఐక్యవేదిక అధ్యక్షుడు నిర్మల నరసింహారెడ్డి పేర్కొన్నారు. కేవీఆర్ పెట్రోల్ బంక్ సమీపంలోని ఓ హోటల్లో రెడ్ల ఐక్యవేదిక శాశ్వత సభ్యుల సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. అనంతరం 10 మంది రెడ్డి విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందజేశారు. గత నెల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సమావేశానికి సహకరించిన సంఘ పెద్దలను సత్కరించారు.

రెడ్ల ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి డాక్టర్ బీవీ రెడ్డి, ఉపాధ్యక్షుడు రమణారెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు వెందోటి ధనుంజయరెడ్డి, సంయుక్త కార్యదర్శి గుండాల ప్రతాప్‌రెడ్డి, కోశాధికారి హేమంత్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు రఘురామ్ రాజీనామా



మాట్లాడుతున్న రఘురామ్ ముదిరాజ్

నెల్లూరు(వీఆర్సీసెంటర్): కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కనకట్ల రఘురామ్ రాజీనామా చేశారు. నగరంలోని ఓ కల్యాణ మండపంలో విలేకరుల సమావేశంలో ఆదివారం ఆయన మాట్లాడారు. ముదిరాజ్‌లను కాంగ్రెస్ పార్టీ పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్, నగరాధ్యక్షుడు చెంచయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, నేతలు గోపాలయ్య, భాస్కర్, దయా, రఘురామయ్య, శివకృష్ణ, సురేష్, శీనయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు





ప్రార్థనల్లో విజయసాయిరెడ్డి, ఖలీల్ అహ్మద్, ఆదాల ప్రభాకర్‌రెడ్డి తదితరులు

నెల్లూరు(బృందావనం): కోటమిట్టలోని షాదీమంజిల్ వద్ద ఇఫ్తార్ విందును ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు లోక్‌సభ అభ్యర్థి విజయసాయిరెడ్డి, నెల్లూరు సిటీ అభ్యర్థి ఖలీల్ అహ్మద్, ఎమ్మెల్సీ, పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, విజయకుమార్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

- నియోజకవర్గంలోని ముస్లింలకు ఇఫ్తార్ విందును వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి నిర్వహించారు.

మాగుంట లేఅవుట్‌లోని సీపీఆర్ కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో ముస్లింలతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

అన్ని విధాలా నగరాభివృద్ధి



ప్రచారంలో విజయసాయిరెడ్డి సతీమణి సునంద, కుమార్తె నేహారెడ్డి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): నెల్లూరు నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి.. ఇక్కడి ప్రజల రుణం తీర్చుకుంటామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు లోక్‌సభ అభ్యర్థి విజయసాయిరెడ్డి సతీమణి సునంద పేర్కొన్నారు. నగరంలోని 14వ డివిజన్ బాలాజీనగర్, పద్మావతినగర్‌లో ఎన్నికల ప్రచారాన్ని తన కుమార్తె నేహారెడ్డితో కలిసి సునంద ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఎంపీగా విజయసాయిరెడ్డి, నగర ఎమ్మెల్యేగా ఖలీల్ అహ్మద్‌ను గెలిపించాలని కోరారు. అనంతరం నేహారెడ్డి మాట్లాడారు. నెల్లూరు అభివృద్ధికి ప్రత్యేక మేనిఫెస్టోను తన తండ్రి రూపొందించారని చెప్పారు. సీఎం సహకారంతో వీటిని తప్పక నెరవేరుస్తామని తెలిపారు. మేయర్ స్రవంతి, కార్పొరేటర్ కర్తం ప్రతాప్‌రెడ్డి, పార్టీ మహిళా విభాగ జిల్లా అధ్యక్షురాలు మొయిళ్ల గౌరి, వికాస్ స్కూల్ కరస్పాండెంట్ జ్యోతి, నేతలు మాధవివర్మ, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాల ప్రారంభం



నిప్పో సెంటర్‌లో..

నెల్లూరు(బృందావనం): నగరంలోని నిప్పో సెంటర్‌లో చలివేంద్రాన్ని జెడ్పీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభించారు. అసోసియేషన్ అధ్యక్షుడు మెట్టు సుధాకర్‌రెడ్డి, కార్యదర్శి ఖాజామస్తాన్, గౌరవాధ్యక్షుడు చెలంచెర్ల భాస్కర్‌రెడ్డి, నారాయణరెడ్డి, కోశాధికారి చెంచయ్య, సభ్యులు శంకరయ్య, బాలసుబ్రహ్మణ్యం, కృష్ణయ్య, మేరీ బ్లెస్సింగ్టన్, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(మినీబైపాస్): మాగుంట లేఅవుట్‌లో చలివేంద్రాన్ని కరాటే మాస్టర్ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

హరివిల్లు ఉగాది పురస్కారాల ప్రదానం



నెల్లూరు(బృందావనం): నగరంలోని పురమందిరంలో హరివిల్లు ఉగాది పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. 25 కళాసంఘాల అధ్యక్షుడు అమరావతి కృష్ణారెడ్డి, హరివిల్లు క్రియేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు దోర్నాల హరిబాబు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని జరిపారు. అనంతరం హరివిల్లు ఉగాది ఆత్మీయ పురస్కారాన్ని సినీనటుడు, ఒంగోలుగిత్త ఫేమ్ కిశోర్‌దాస్‌కు అందజేశారు. విజయప్రకాష్ (కేఎన్నార్ స్కూల్), డేగల సాంబశివరావు (శాస్త్రీయ నృత్య గురువు), తూర్పునాటి రమణయ్య (టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారుడు), తిమ్మిరి రవీంద్ర (చిత్రకారుడు), జనార్దన్ శివలంకి (దర్శకుడు), కరిముల్లా (నృత్య గురువు, వెస్ట్రన్ డ్యాన్స్), దండిగుంట శ్రీధర్ (పౌరాణిక, సాంఘిక నటుడు), గుమ్మళ్లపాటి ప్రభాకర్ (డోలు విద్వాన్), శీనయ్య (డప్పు కళాకారుడు), పూజ (నృత్య కళాకారిణి)కు పురస్కారాలను అందజేసి సత్కరించారు. వాకాటి విజయకుమార్‌రెడ్డి, అందె శ్రీనివాసులు, దేవరాల సుబ్రహ్మణ్యంయాదవ్, కళాసంఘాల కన్వీనర్లు అమీర్‌జాన్, నేదురుమల్లి హరనాథ్‌రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.